## అగ్రి ప్రెన్యూర్లకు అవార్డులు



అవార్డులు అందుకున్న అగ్రి ప్రెన్యూర్‌లు

రాజేంద్రనగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) అందిస్తున్న అగ్రి క్లినిక్స్ అగ్రి బిజినెస్ సెంటర్స్ శిక్షణపొంది వ్యవసాయ దారులకు ఉత్తమ సేవలందిస్తున్న 82 మంది అగ్రి ప్రెన్యూర్లను ఈ నెల 12న న్యూఢిల్లీలో సన్మానించినట్లు మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ శుభా ఠాకూర్ చేతుల మీదుగా అగ్రిప్రెన్యూర్లకు నగదు బహుమతితో పాటు మెమెంటో, సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మేనేజ్‌లో 83,810 మంది అగ్రి గ్రాడ్యుయేట్లు శిక్షణ పొందారని, వారిలో 36,580 మంది గ్రామీణ ప్రాంతాల్లో అగ్రి వెంచర్లు స్థాపించారన్నారు.

ABN
ఆంధ్రజ్యోతి

# మేనేజ్‌కు వ్యవసాయ విస్తరణలో లీడర్‌షిప్ అవార్డు



అవార్డు అందుకున్న చంద్రశేఖర

**రాజేంద్రనగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి):** వ్యవసాయ పరిశోధనలు, విస్తరణ విభాగంలో దేశ విదేశాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న రాజేంద్రనగర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనెజ్‌మెంట్ (మేనేజ్)కు ఎక్స్‌టెన్షన్ లీడర్‌షిప్ అవార్డు లభించింది. వారణాసిలోని బనారస్ హిందు యూనివర్సిటీలో జరుగుతున్న 3వ ఇంటర్నేషనల్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌లో మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర ప్రముఖ వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ యశ్వంత్ సింగ్, ప్రొఫెసర్ కళ్యాణ్ గాదేయ్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

# మేనేజ్ డీజీ చంద్రశేఖరకు జాతీయ పురస్కారం



చంద్రశేఖర

ఈనాడు, హైదరాబాద్: జాతీయ వ్యవసాయ విస్తరణ, నిర్వహణ సంస్థ (మేనేజ్) డైరెక్టర్ జనరల్ చంద్రశేఖరకు జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారం లభించింది. వారణాసిలోని బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం (బీహెచ్‌యూ) నిర్వహించిన 'అంతర్జాతీయ వ్యవసాయ విస్తరణ విద్య' సదస్సులో ఈ అవార్డును ఆయనకు ముఖ్యఅతిథి ఉపకులపతి కుష్వా సాకేత్ అందజేశారు. 'వ్యవసాయ విస్తరణ, సమాచార పంపిణీ' రంగంలో విస్తృతమైన సేవలు అందించినందుకు 'విస్తరణ నాయకత్వ ఉత్తమ పురస్కారానికి' చంద్రశేఖరను ఎంపిక చేసినట్లు వర్సిటీ ప్రకటించింది. రైతు కేంద్రంగా మేనేజ్‌ని అభివృద్ధి చేసి వ్యవసాయ విస్తరణ రంగంలో అపారమైన సేవలు అందించడం ద్వారా చంద్రశేఖర వ్యవసాయరంగానికి ఎంతో ఉపయోగపడినందుకు ఈ గుర్తింపు లభించిందని బీహెచ్‌యూ వివరించింది.

TG+



ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు..

# వ్యవసాయ మేనేజ్‌మెంట్ డిగ్రీకి క్రేజ్

(మొదటి పేజీ తరువాయి)



చంద్రశేఖర

గరిష్ఠంగా ఇద్దరికి ఏడాదికి రూ.20 లక్షల ప్యాకేజీ లభించింది. ఐటీసీ, అదానీ క్యాపిటల్, మెక్ డొనాల్డ్స్, కోరమాండల్, బేయర్ క్రాప్‌సైన్సెస్, క్రిసిల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐడీఎఫ్‌సీ వంటి 27 ప్రముఖ సంస్థలు వీరికి ఉద్యోగాలిచ్చాయని 'మేనేజ్' డైరెక్టర్ జనరల్ చంద్రశేఖర 'ఈనాడు'కు చెప్పారు. సగటు వేతనం రూ.12.16 లక్షలు లభించిందని ఆయన వివరించారు. వ్యవసాయ వాణిజ్యం ప్రధాన అంశంగా ఈ కోర్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే క్యాట్ ర్యాంకుల ఆధారంగా ఈ కోర్సులో సీట్లు కేటాయిస్తారు.

ABN
ఆంధ్రజ్యోతి

# 'మేనేజ్' అభ్యర్థికి 45.56 లక్షల ప్యాకేజీ

## అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు నూరు శాతం ప్లేస్‌మెంట్స్

రాజేంద్రనగర్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్)లో ఈ సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో ఇద్దరు విద్యార్థులకు ఆఫ్రికా దేశమైన టోగోలో ఏడాదికి రూ.45.56లక్షల వేతనంతో ఉద్యోగాలు లభించాయని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ పి.చంద్రశేఖర తెలిపారు. గోద్రెజ్ కంపెనీ మరో ఇద్దరిని ఏడాదికి రూ.20లక్షల వేతనంతో ఉద్యోగాల్లోకి తీసుకుందని పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థుల సగటు వేతనం ఏడాదికి రూ.12.16లక్షలుగా ఉందన్నారు. మేనేజ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధించినట్టు చెప్పారు.

సాక్షి

# ‘మేనేజ్’కు ఎక్స్‌టెన్షన్ లీడర్‌షిప్ అవార్డు

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)కు జాతీయ స్థాయిలో ఎక్స్‌టెన్షన్ లీడర్‌షిర్ అవార్డు దక్కింది.ఈ మేరకు మేనేజ్ డైరెక్టర్ జనరల్ చంద్రశేఖర్ వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఈ అవార్డును అందజేసింది. వ్యవసాయ విద్యలో చేసిన విశేష కృషికి గాను ఈ అవార్డును ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి 30 వరకు వారాణాసిలోని జరుగుతున్న అంతర్జాతీయ విస్తరణ విద్యా సదస్సు 2023లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎక్స్‌టెన్షన్ లీడర్‌షిప్ అవార్డ్ అనేది తమ సంస్థ లక్ష్యమని తమ సిబ్బంది అత్యుత్తమ అంకితభావాంతో పని చేయడంతో అద్భుతమైన ఫలితాలను సాధించినందుకు గాను అవార్డు దక్కిందన్నారు.

ఫిర్యాదు చేస్తామన్నారు.

## 'మేనేజ్'కు ఎక్స్‌టెన్షన్ లీడర్‌షిప్ అవార్డు

**ఏజీవర్సిటీ:** రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)కు జాతీయ స్థాయిలో ఎక్స్‌టెన్షన్ లీడర్‌షిర్ అవార్డు దక్కింది.ఈ మేరకు మేనేజ్ డైరెక్టర్ జనరల్ చంద్రశేఖర్ వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఈ అవార్డును అందజేసింది. వ్యవసాయ విద్యలో చేసిన విశేష కృషికి గాను ఈ అవార్డును ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి 30 వరకు వారాణాసిలోని జరుగుతున్న అంతర్జాతీయ విస్తరణ విద్యా సదస్సు 2023లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎక్స్‌టెన్షన్ లీడర్‌షిప్ అవార్డ్ అనేది తమ సంస్థ లక్ష్యమని తమ సిబ్బంది అత్యుత్తమ అంకితభావాంతో పని చేయడంతో అద్భుతమైన ఫలితాలను సాధించినందుకు గాను అవార్డు దక్కిందన్నారు.



# ఏన్కూరు 'ఆగ్రోస్'కు జాతీయ పురస్కారం

ఈనాడు, హైదరాబాద్: ఖమ్మం జిల్లా ఏన్కూరులో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వహిస్తున్న ఎ.సాయిరాం జాతీయ స్థాయిలో ద్వితీయ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. దిల్లీలో జాతీయ వ్యవసాయ విస్తరణ, నిర్వహణ సంస్థ (మేనేజ్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శోభాఠాకూర్ ఈ పురస్కారం ప్రదానం చేసినట్లు రాజేంద్రనగర్‌లోని మేనేజ్ డైరెక్టర్ జనరల్ చంద్రశేఖర సోమవారం తెలిపారు. రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించిందని ఆగ్రోస్ ఎండీ రాములు తెలిపారు.



# వ్యవసాయ మేనేజ్‌మెంట్ డిగ్రీకి క్రేజ్

- మేనేజ్‌లో పీజీడీఎం చదివిన వారందరికీ కొలువులు
- ప్రాంగణ నియామకాల్లో గరిష్ఠంగా రూ.20 లక్షల వార్షిక వేతనం

ఈనాడు, హైదరాబాద్: వ్యవసాయ కోర్సులు పూర్తిచేసినవారికి సాఫ్ట్‌వేర్ కొలువులకు దీటుగా ఆకర్షణీయ ప్యాకేజీలతో ఉద్యోగాలొస్తున్నాయి. రాజేంద్రనగర్‌లోని 'జాతీయ వ్యవసాయ విస్తరణ, నిర్వహణ సంస్థ' (మేనేజ్)లో 'పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్'(పీజీడీఎం) కోర్సు పూర్తిచేసిన 2021-23 బ్యాచ్‌లోని మొత్తం 66 మందికి ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు లభించాయి. దేశంలోనే ప్రముఖ కంపెనీలు రిక్రూట్‌మెంట్‌లో పాల్గొని వీరికి ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలిచ్చాయి. ...మిగతా 3లో